బయాలజీ - కంటెంట్ (ఎస్‌ఏ)

# వ్యాధులు – లక్షణాలు

| వైరస్‌ల వల్ల వచ్చే వ్యాధులు | | | |
|---|---|---|---|
| వ్యాధి | కారకం | వ్యాపించే విధానం | లక్షణాలు |
| జలుబు | రినోవైరస్ | తుంపరల వల్ల, ప్రత్యక్ష సంబంధం | ముక్కు కారడం, తలనొప్పి |
| పోలియో మైలిటిస్ | పోలియో వైరస్, ఎంటరో వైరస్ | ఈగలు, నీరు, ఆహారం | తలనొప్పి, వాంతులు, శరీరంలో ఒకటి రెండు అవయవాలకు పక్షవాతం, బలహీనత |
| గవద బిళ్లలు (మంప్స్) | పారామిక్సో వైరస్ పరోటైడస్ | ప్రత్యక్ష సంబంధం, వైరస్ లాలాజల గ్రంథుల మీద దాడి | జ్వరం, తలనొప్పి, లాలాజలం అధికంగా ఊరడం – లాలాజల గ్రంథులు వాయడం, గొంతు ఎండిపోవడం |
| తట్టు (మీజిల్స్) | పారామిక్సో వైరస్ (తట్టు వైరస్) | ప్రత్యక్షసంబంధం దగ్గేటప్పుడు వెలువడే తుంపరల ద్వారా | ముక్కు కారడం, శ్లేష్మ పటలం వాపు, చర్మం మీద ఎర్రని గుల్లలు |
| మశూచి (స్మాల్‌పాక్స్) | వరియొల వైరస్ | ప్రత్యక్ష సంబంధం | జ్వరం, తలనొప్పి, వెన్నునొప్పి, చర్మం మీద గుల్లలు, పొక్కులు ఏర్పడి గుంటలు పడటం |
| ఇన్‌ఫ్లూ యెంజా (ఫ్లూ) | ఆర్థోమిక్సో వైరస్ | ప్రత్యక్ష సంబంధం, వస్తువుల ద్వారా | జ్వరం, కండరాల నొప్పి, గొంతు పుండు, పొడిదగ్గు, ఊపిరితిత్తులపై బ్యాక్టీరియా దాడి |

1. ఒక వ్యాధిగ్రస్థుడికి నీటిని చూస్తే భయం, వణుకు పుడుతుంది. అతనికున్న వ్యాధి?
   1) డెంగ్యూ  2) టెటానస్  3) రేబిస్  4) ఎయిడ్స్

2. కిందివాటిలో ఏ వ్యాధి లైంగిక సంపర్కానికి సంబంధించింది కాదు?
   1) వైరల్ ఎన్‌సెఫాలిటిస్  2) గనేరియా
   3) సిఫిలిస్  4) యాంటీ ఇమ్యునో డెఫిషియన్సీ– సిండ్రోమ్

3. లాలాజల గ్రంథులపై దాడి చేసే పారామిక్సో వైరస్ వల్ల కలిగే వ్యాధి?
   1) జలుబు  2) గవద బిళ్లలు  3) మీజిల్స్  4) డయేరియా

4. సిఫిలిస్, మలేరియా, కలరా వంటి వ్యాధులు సంక్రమించడానికి కారకాలు వరుస క్రమంలో?
   1) ప్రోటోజోవా – ప్రత్యక్ష సంబంధం – ఈగలు
   2) ఎలుకలు – ఆడ అనాఫిలిస్ దోమ – నీరు
   3) లైంగిక సంపర్కం – ఆడ అనాఫిలిస్ దోమ – ఈగలు

4) మట్టిలోని బ్యాక్టీరియా – కలుషిత ఆహారం – గాలి

| పోషక పదార్థాల లోపం వల్ల వచ్చే వ్యాధులు | | |
|---|---|---|
| పదార్థ లోపం | వ్యాధి | కారణం/లక్షణాలు |
| ప్రోటీన్ | క్వాషియోర్కర్ | తల్లిపాల బదులు కార్బోహైడ్రేట్ ఆహారంపై ఆధారపడ్డ ఐదేళ్లలోపు పిల్లలు ఈ వ్యాధికి లోనవుతారు. వికారంగా ఉండటం, పెరుగుదల ఆగిపోవడం, బరువు కోల్పోవడం, బాన పొట్ట, మానసిక వైకల్యం కలుగుతాయి. |
| ఖనిజాలు | మెరాస్మస్ | తల్లిపాలకు బదులు పోషక విలువలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకునే ఏడాదిలోపు పిల్లలు ఈ వ్యాధికి లోనవుతారు. కండరాలు సరిగా ఎదగక పోవడం, అవయవాల బలహీనత, పక్క టెముకలు బయట పడటం వంటివి కలుగుతాయి. |
| ఇనుము (Fe) | రక్త హీనత | ఎర్ర రక్తకణాల్లో హీమోగ్లోబిన్ లోపం వల్ల వ్యక్తులు పాలిపోవడం, ఆకలి కోల్పోవడం, త్వరగా అలసిపోవడం. |
| పొటాషియం | హైపోకలేమియా | విపరీతమైన వాంతులు, విరేచనాలతో పొటాషియం కోల్పోవడం, హృదయ స్పందన రేటు అధికమవడం, మూత్రపిండం దెబ్బతినడం, బలహీనత, కండరాల పక్షవాతం. |
| సోడియం Na (Natrium) | హైపోనట్రేమియా | సోడియం నష్టపోవడం, నిర్జలీకరణం, రక్తపోటు తగ్గడం, బరువు కోల్పోవడం |
| అయోడిన్ (I) | గ్రంథివాపు | థైరాయిడ్ గ్రంథివాపు |
| కాల్షియం (Ca) | రికెట్స్, ఆస్టియో మలేసియా | విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. |

**5. ట్రిపనో సోమా గాంబియన్సీ అనే ప్రోటోజోవన్ వల్ల కలిగే వ్యాధి?**

1) టైఫాయిడ్ 2) అతిసారం 3) న్యుమోనియా 4) నిద్రాజాడ్యం

**6. కిందివాటిలో సరైన జత?**

1) ప్లాస్మోడియం – సాండ్ ఈగ
2) విబ్రియో కలరా – ఆడ అనాఫిలిస్ దోమ
3) ట్రిపనో సోమా – సీసీ ఈగ
4) క్లాస్ట్రీడియం టెటాని – పెంపుడు జంతువు

**7. చికిత్స కోసం వైద్యుడి వద్దకు వెళ్లిన వ్యాధిగ్రస్థులు చెప్పిన లక్షణాల క్రమం కింది విధంగా ఉంది.**

ఎ. చలిజ్వరం, తీవ్ర తల నొప్పి
బి. రక్త విరేచనాలు – పొత్తి కడుపు నొప్పి
సి. కండరాల సంకోచం – నరాల తీపులు

**వీరు బాధపడుతున్న వ్యాధులు వరుస క్రమంలో తెల్పండి.**

1) కలరా – టైఫాయిడ్ – డిఫ్తీరియా

2) అమీబియాసిస్ – మలేరియా – డయేరియా
3) మలేరియా – అమీబియాసిస్ – ధనుర్వాతం
4) అపెండెసైటిస్ – ధనుర్వాతం – పోలియో

8. కిందివాటిలో ఏ వ్యాధి కలుషిత ఆహారం, ఈగల వల్ల సంక్రమించదు?
1) మలేరియా 2) కలరా 3) టైఫాయిడ్ 4) అమీబియాసిస్

9. న్యుమోనియా వ్యాధిని కలిగించే సూక్ష్మజీవికి సంబంధించింది?
1) వైరస్ 2) బ్యాక్టీరియా 3) ప్రోటోజోవన్ 4) శిలీంధ్రం

10. వ్యాధి, వ్యాధి కారకానికి సంబంధించి సరికాని జత?
1) మలేరియా – ప్లాస్మోడియం 2) స్లీపింగ్ సిక్‌నెస్ – ట్రిపనోసోమా
3) గవదబిళ్లలు – ఎన్‌సెఫలాటిస్ వైరస్ 4) జలుబు – రినో వైరస్

11. ఏ వ్యాధి ప్రభావం శ్వాస అవయవాలపై ఉండదు?
1) ట్యుబర్ క్యులోసిస్ 2) న్యుమోనియా 3) కోరింత దగ్గు 4) మీజిల్స్

12. కిందివాటిలో క్షయ వ్యాధికి చెందిన లక్షణం?
1) శ్లేష్మంతో కూడిన దగ్గు 2) ఆకలి తగ్గడం, బరువు తగ్గడం
3) జ్వరం 4) పైవన్నీ

13. 'హైడ్రోఫోబియా'ను కలిగించే వైరస్?
1) హెర్పెస్ వైరస్ 2) రాబ్డో వైరస్ 3) ఎన్‌సెఫలాటిస్ 4) ఆరోమిక్సో వైరస్

14. ప్లేగు వ్యాధి నిర్మూలనకు ఎవరు కనుగొన్న టెట్రాసైక్లిన్ అనే ఔషధం ఉపయోగపడింది?
1) అబ్దుల్ కలాం 2) డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు
3) లూయీ పాశ్చర్ 4) అలెగ్జాండర్ ఫ్లెమింగో

15. ఏ వ్యాధి బ్యాక్టీరియా, వైరస్, ప్రోటోజోవన్ వల్ల కలుగదు?
1) క్యాషియోర్కర్ 2) టెటానస్ 3) మలేరియా 4) న్యుమోనియా

16. క్యాషియోర్కర్ దేని లోపం వల్ల వస్తుంది?
1) ఇనుము 2) ప్రోటీన్ 3) అయోడిన్ 4) కాల్షియం

17. పొటాషియం లోపం వల్ల వచ్చే వ్యాధి?
1) హైపోకలేమియా 2) హైపోనట్రేమియా 3) హైపోగ్లైసిస్ 4) అనీమియా

18. పోషక పదార్థాలు, వాటి లోపాలకు సంబంధించి సరైన జతలు?

ఎ. ఇనుము – కండరాల పక్షవాతం
బి. సోడియం – హైపోనట్రేమియా
సి. కాల్షియం – ఆస్టియో మలేసియా
డి. పొటాషియం – క్వాషియోర్కర్

1) ఎ, బి 2) ఎ, సి 3) బి, డి 4) సి, డి

19. అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధి?

1) రక్తహీనత 2) బానపొట్ట 3) థైరాయిడ్ వాయడం 4) మెరాస్మస్

20. ఒక వ్యక్తిలో నిర్జలీకరణం, రక్తపోటు తగ్గడం, బరువు కోల్పోవడం వంటి లక్షణాలు గుర్తించారు. ఆ వ్యక్తిలో కింది వాటిలో ఏ ధాతులోపం ఉన్నట్లు నిర్ధారించవచ్చు?

1) కాల్షియం 2) అయోడిన్ 3) పొటాషియం 4) సోడియం

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 1 | 3) 2 | 4) 3 | 5) 4 | 6) 3 | 7) 3 | 8) 1 |
| 9) 2 | 10) 3 | 11) 4 | 12) 4 | 13) 2 | 14) 2 | 15) 1 | 16) 2 |
| 17) 1 | 18) 3 | 19) 3 | 20) 4 | | | | |

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. మలేరియా సోకిన మానవునిలో చలిజ్వరం వచ్చే సమయం? (డీఎస్సీ - 2008)

1) ఎర్ర రక్తకణాలు పగిలి మీరో జాయింట్లు విడుదలయ్యే సమయం
2) స్పోరో జాయింట్ల ఉత్పత్తి సమయం
3) స్పోరో జాయింట్లు కాలేయ కణాల్లో చేరే సమయం
4) క్రిప్టో మీరో జాయింట్లు ఎర్ర రక్త కణాల్లో ప్రవేశించే సమయం

2. మానవుల్లో వచ్చే $x$ –డిఫ్తీరియా, $y$– తట్టు, $z$ – కోరింత దగ్గు అనే వ్యాధులను కల్గించే సూక్ష్మజీవుల పేర్ల క్రమం? (డీఎస్సీ - 2008)

1) $x$– వైరస్, $y$ –బ్యాక్టీరియా, $z$– ప్రోటోజోవా
2) $x$– ప్రోటోజోవా, $y$ –బ్యాక్టీరియా, $z$– వైరస్
3) $x$ –వైరస్, $y$–బ్యాక్టీరియా, $z$– వైరస్
4) $x$ బ్యాక్టీరియా, $y$ వైరస్, $z$ బ్యాక్టీరియా

3. ఏ వ్యాధి సోకితే శరీరం నుంచి ఎక్కువ శాతం నీరు బయటకు పోయి నిర్జలీకరణ స్థితి ఏర్పడుతుంది?(డీఎస్సీ - 2002)

1) టైఫాయిడ్ 2) మలేరియా 3) కలరా 4) డిఫ్తీరియా

4. వేటిని తగినంత మొత్తాల్లో భుజించకపోతే మనం త్వరగా అలసిపోయి నీరసంగా తయారవుతాం? (డీఎస్సీ - 2004)

1)కార్బోహైడ్రేట్లు 2) ప్రోటీన్లు 3) కొవ్వులు 4) విటమిన్లు



www.sakshieducation.com

5. 'మిక్సోవైరస్ పరోటైడస్' వల్ల కలిగే వ్యాధి?

1) మెదడువాపు 2) గవద బిళ్లలు 3) తట్టు 4) హెపటైటిస్

## సమాధానాలు

1) 1 2) 4 3) 3 4) 1 5) 2

www.sakshieducation.com